www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 24 జూన్ 2025 | 5 | కాకినాడ



అండర్-18 కబడ్డీకి ఉప్పాడ యువకుని ఎంపిక

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి



అండర్-18 కబాడ్డీ జాతీయస్థాయి జట్టుకు ఉప్పాడ గ్రామ పరిధిలోని కొత్తపేటకు చెందిన పల్లేటి లక్ష్మీనారాయణ ఎంపికయ్యాడు. కాకినాడ ప్రయివేట్ కళాశాలలో లక్ష్మీనారాయణ ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. ఈనెల 28 నుంచి జులై ఒకటో తేదీ వరకు ఉత్తరాఖాండ్‌లో జరిగే జాతీయస్థాయి కబాడ్డీ పోటీల్లో ఆడనున్నాడు. జాతీయస్థాయి కబాడ్డీ పోటీకి ఎంపికైన లక్ష్మీణారాయణను తోటి స్నేహితులు సంతోషం వ్యక్తం చేశారు.

కమ్యూనిస్టు పార్టీయే ప్రత్యామ్నాయం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

దేశంలో, రాష్ట్రంలో భూర్జువా పార్టీలకు కమ్యూనిస్టు పార్టీయే ప్రత్యామ్నాయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్, సిపిఎం నాయకులు, కవి, రచయిత యాసలపు సూర్యారావు 13వ వర్ధంతి సందర్భంగా పెద్దాపురం వరహాలయ్యపేటలో సోమవారం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. వైసిపికి టిడిపి, టిడిపికి వైసిపి ప్రత్యామ్నాయం కాదని, ఆయా పార్టీలు కార్పొరేట్ శక్తులకు అభివృద్ధి పేరుతో భూములను, ప్రజల సంపదను దోచిపెడుతున్నాయన్నారు. కమ్యూనిస్టు పార్టీ విధానాలతో అభివృద్ధి సాధ్యమని చెప్పారు. భూమి ప్రజల చేతుల్లో ఉండాలని, కార్పొరేట్ల చేతుల్లో కాదని తెలిపారు. కాకినాడ సెజ్‌లో కార్పొరేట్ కంపెనీలకు భూములు ఇచ్చి 18 ఏళ్ల గడుస్తోందని, ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. కులం, మతం, ప్రాంతం అవినీతిలో కూరుకుపోయిన నేటి పెట్టుబడిదారీ రాజకీయాల్లో ప్రజల కోసం నికార్సుగా పని చేసే సూర్యారావు వంటి స్వచ్ఛమైన రాజకీయ నాయకులు ఎంతో అవసరమని అన్నారు. నేటి రాజకీయాల్లో డబ్బు కట్టలతో వంది మాగదులను వేసుకుని వస్తున్నారని, ప్రజలకోసం నీకార్సుగా పని చేసే వారు కనబడడం లేదన్నారు. సూర్యారావు మన మధ్యలో లేకపోయినా ఆయన చేసిన ప్రజా ఉపయోగకర పనులు గుర్తుండిపోతాన్నాయన్నారు. ఆయన లాంటి వారు చాలా అరుదుగా ఉంటారన్నారు. ప్రజా నాయకునిగా, ఆదర్శ కమ్యూనిస్టుగా చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ప్రజల కోసం నిలబడి అరుదైన వ్యక్తుల్లో సూర్యారావు ఒకరన్నారు. ప్రజల కోసం సర్వస్వం అర్పించారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవినీతి చేసిన వారిని పార్టీలోకి తీసుకుని కండువాలు కప్పుతోందని విమర్శించారు. మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య ఐక్యత చెడగొడుతోందన్నారు. విశ్వ గురువు అని ప్రచారం చేసుకునే మోడీ భారతీయ విద్యార్థులను అమెరికా సంకెళ్లు వేసి పంపితే నోరు ఎందుకు మెదపలేదో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో టిడిపి, జనసేన పార్టీలు బిజెపికి దాసోహం అయిపోయాయన్నారు. సంవత్సర కాలంలో మోడీ మూడుసార్లు రాష్ట్ర పర్యటన చేసారని కానీ, రాష్ట్రానికి ఒరిగింది ఏముందని ప్రశ్నించారు. గతంలో మోడీని తిట్టిన ఇదే నాయకులు ఇప్పుడు పొగుడుతుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ రకమైన రాజకీయాలు రాష్ట్ర ప్రజలకు మంచిది కాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం మెగా డిఎస్‌సిపై చేశారని, దాని అమలుకు సంవత్సర కాలం పట్టిందని ఎద్దేవా చేశారు. కార్పొరేట్ సంస్థలకు రెండు మూడు నెలల్లోనే భూములను కారు చౌకగా కట్టబెడుతున్నారని విమర్శించారు. ఒక పెన్షన్ పథకం మినహా మిగిలిన సూపర్ సిక్స్ పథకాలేవీ అమలు కావడం లేదన్నారు. డబ్బులు లేవని చెబుతున్నారని, జిఎస్‌టిలో మనకు కేంద్రం నుంచి సగం వాటా రావాల్సి ఉన్నా ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. రాజధానికి నిధులు, పోలవరం నిర్వాసితుల సమస్యలు, పునరావాసం వంటి అనేక పెండింగ్ అంశాలతో బాటు ఇతర రాష్ట్ర ప్రయోజనాలపై ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు, ఆస్తి పన్ను పెంచారని, ప్రజలకు సేవ చేస్తా అంటూ అధికారంలోకి వచ్చి ప్రజలపై భారాలు మోపారని తెలిపారు. ప్రజల కోసం సేవ చేయడమే సూర్యారావుకు నిజమైన నివాళి అన్నారు. తొలుత సూర్యారావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సిపిఎం పెద్దాపురం మండల కార్యదర్శి డి.క్రాంతికుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.బేబీరాణి, రాజశేఖర్, పలివెల వీరబాబు, నీలపాల సూరిబాబు, సిరిపురపు శ్రీనివాస్, కేదారి నాగు, వీర్రాజు, కృష్ణ, గడిగట్ల సత్తిబాబు, స్నేహ, అప్పన్న పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

సభలో ఆకట్టుకున్న కళారూపాలు



సభలో ఆకట్టుకున్న కళారుపాలు

సూర్యారావు వర్ధంతి సందర్భంగా ప్రదర్శించిన కళా రూపాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. తేనెల తేటల మాటలతో కోలాటం, సావిత్రీ బాయ్ పూలే కోలాటం, జై ఎర్రజండా, కందుకూరి వీరేశలింగం రూపకం ప్రదర్శించారు. సిపిఎం ఉద్యమ చరిత్ర జనం కోసం నృత్య రూపకం ప్రదర్శించారు. సిరిపురపు బంగారు రాజు, అనూష, అంజలి, జస్విత, మంతెన సత్తిబాబు, మాగపు నాగు, రామిశెట్టి సుబ్రహ్మణ్యం, అమృత, నమ్రత, పూజిత, నిహారిక, దీపిక, అఖిల, నిఖిల, సూర్యకళ, లీల పాల్గొన్నారు.



ముట్టడి కార్యక్రమంలో మాట్లాడుతున్న సంఘం గౌరవ అధ్యక్షురాలు జి బేబీ రాణి

ఆశాల డిఎంహెచ్ఒ కార్యాలయ ముట్టడి

సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ

ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తమకు వర్తింప చేయాలంటూ ఆశా కార్యకర్తలు డిఎంహెచ్ఒ కార్యాలయాన్ని ముట్టడించారు. సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఈ ముట్టడి కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.బేబిరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి మాట్లాడారు. ఎన్నికల ముందు చిరుద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి, నేడు అధికారంలోకి వచ్చాక చంద్రబాబునాయుడు మాట తప్పారని అన్నారు. ఆశా కార్యకర్తలకు తల్లికి వందనం, కుటుంబంలో వృద్ధులకు వృద్ధాప్య, వికలాంగ పెన్షన్, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్‌కి గర్భిణీ నమోదుల టార్గెట్ పెట్టరాదని, టార్గెట్లు చేయకపోతే వేతనాలు వేయమంటూ అధికారుల చేస్తున్న వేధింపులు ఆపాలని, టిబి, లెప్రసీ, ఎన్‌సిడి లాంటి ఆన్‌లైన్ లింకులతో సర్వేలు, ఫీవర్ సర్వేలు ఆపాలని, ప్రభుత్వం నాసిరకమైన ఫోన్లు మార్చి కొత్తఫోన్లు ఇవ్వాలని, ఆన్‌లైన్ రికార్డులు నమోదు, రివ్యూలు ఆపాలని, ఆశాల చేత చేయిస్తున్న అదనపు పనికి ఆదనపు వేతనం చెల్లించాలని, ప్రతీ నెలా జిల్లా అధికారులతో జాయింట్ మీటింగ్ పెట్టి సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. సంక్షేమ పథకాలు అమలుకు ఆటంకంగా ఉన్న సిఎఫ్ఎంఎస్ నమోదును రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మార్పు చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. ధర్నా చేసిన ప్రతిసారి అధికారులు అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం మినహా ఆచరణలో అమలు చేయడం లేదన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిఎంహెచ్ఒ డాక్టర్ నరసింహనాయక్ అందజేశారు. ఆశా కార్యకర్తలకు టార్గెట్లు ఉండవని,ఎవరైనా టార్గెట్లు విధిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులకు రాతపూర్వక ఆదేశాలు ఇస్తామని, ఈ వారంలోనే అధికారులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటుచేస్తామని, సంక్షేమ పథకాల అమలు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని డిఎంహెచ్ఒ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అంకాడి పద్మావతి, జిల్లా కోశాధికారి నొక్కు లలిత, రాయుడు నాగలక్ష్మి, ఎం.బేబి, ఎం.లక్ష్మి, సిహెచ్.వెంకటలక్ష్మి, ఎల్.దుర్గాదేవి, సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యులు షేక్ పద్మ, అనంతలక్ష్మి, నగర అధ్యక్షురాలు భారతిప్రియ, నాయకులు లక్ష్మీ, వరలక్ష్మి, నాగలక్ష్మి, వేణి పాల్గొన్నారు

ధాన్యం బకాయిల కోసం రైతుల ధర్నా

ప్రజాశక్తి - తాళ్లరేవు

రైతాంగానికి చెల్లించాల్సిన ధాన్యం బకాయిలను తక్షణమే చెల్లించాలని రైతులు ధర్నా చేశారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు మాట్లాడారు. రబీలో వచ్చిన ధాన్యంను విక్రయించి 50 రోజులు దాటినా నేటికీ రైతులకు సంబంధిత సొమ్మును జమ చేయలేదని విమర్శంచారు. ఖరీఫ్ సాగు ప్రారంభం అయిందని, గత బకాయిలు చెల్లించకపోవడంతో పెట్టుబడులు ఏవిధంగా పెడతారని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు చేయమని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన రైతాంగ సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. కౌలు రైతులు సూరంపూడి శ్రీనివాస్, మేడిశెట్టి శ్రీనివాస్, బాదం సత్యనారాయణ మాట్లాడుతూ అప్పులు చేసి పెట్టుబడి పెట్టి పండించిన పంటను ప్రభుత్వానికి విక్రయించామని, ఆ సొమ్ములు రైతులకు చెల్లించకపోతే ఏం తిని బతకాలని నిలదీశారు. ఖరీఫ్ పంట ఏ విధంగా సాగు చేయాలని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ పి.త్రినాధరావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఇల్ల శ్రీను, దంగేటి నాగేశ్వరరావు, మేడిశెట్టి ఏడుకొండలు, దున్న పేర్రాజు, పిల్లి భైరవమూర్తి, దంగేటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



బకాయిలను విడుదల చేయాలని నినాదాలు చేస్తున్న రైతులు

సార్వత్రిక సమ్మె జయప్రదానికి కృషి

ప్రజాశక్తి - కాకినాడ



జెసికి సమ్మెను నోటీసునును ఇస్తున్న కేంద్ర కార్మిక సంఘాల నేతలు

జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు అందరూ పాల్గొనాలని కేంద్ర కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ శాఖల అధికారులకు సమ్మె నోటీసులు అంద జేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, సిఐటియు నగర నాయకులు మేడిశెట్టి వెంకటరమణ, ఐఎన్‌టియుసి నాయకులు తాళ్లూరి రాజు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే కార్మికుల పరిస్థితి బ్రిటిష్ కాలంలో బానిసలుగా మారిపోతుందన్నారు. లేబర్ కోడ్లు రద్దు కోసం అధికారులు కృషి చేయాలని కోరారు. కనీస వేతనాలు సవరణ చేపట్టి 14 సంవత్సరాలు అవుతుందని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పని గంటల పెంపు చేయడం చాలా దారుణమని, ప్రపంచవ్యాప్తంగా పనిగంటలు తగ్గించి వేతనాలు పెంచి ఇస్తుంటే మన రాష్ట్రంలో పని గంటల పెంచడం దుర్మార్గమని అన్నారు.

సచివాలయ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - కాకినాడ



ధర్నాలో నినాదాలు చేస్తున్న సచివాలయ ఉద్యోగులు

సచివాలయ ఉద్యోగుల బదిలీకి ఇచ్చిన జిఒలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సచివాలయ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక మునిసిపల్ కార్యాలయం ఎదుట జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పట్టణ, స్థానిక సంస్థలలో జిఎస్‌డబ్ల్యుఎస్ వ్యవస్థ కింద పని చేస్తున్న ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జిఒలకు సంబంధించి పలు సమస్యలు ఎదురౌతున్నాయన్నారు. ఉద్యోగులు తమ స్వస్థల మండలంలో పనిచేయడాన్ని నిషేధిస్తుందని, ఇది యుఎల్‌బి ప్రాంతాలలో తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోందన్నారు. పట్టణ ఉద్యోగులకు మండలంలో కాకుండా స్థానిక వార్డును బదిలీలకు యూనిట్‌గా పరిగణించాలని కోరారు. మిగులు సిబ్బందిని ఎలా గుర్తించి నిర్వహిస్తారనే దానిపై జిఒలో స్పష్టత లేదన్నారు. పారదర్శక ప్రమాణాలు లేకుండా డిప్యుటేషన్లు జరగవచ్చనే ఆందోళన ఉందని, పూర్తి హేతుబద్ధీకరణతో మార్గదర్శకాలు జారీ చేసిన తర్వాత మాత్రమే బదిలీలను ప్రారంభించాలన్నారు. చాలా మంది ఉద్యోగులు ఐదు సంవత్సరాలకు పైగా సర్వీస్ పూర్తి చేసి పదోన్నతి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. బదిలీలు ప్రారంభించే ముందు పెండింగ్‌లో ఉన్న డిఎ బకాయిలు, నోషనల్ ఇంక్రిమెంట్‌లు, ఇతర ఆర్థిక ప్రయోజనాలను విడుదల చేయాలని కోరారు. రెండు రోజుల్లో స్పష్టత లేనప్పుడు, ఉద్యోగులు పెన్-డౌన్, సమ్మె వంటి శాంతియుత నిరసన చేస్తామన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సెక్రటరీలు, అడ్మినిస్ట్రేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

48వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం



నినాదాలు చేస్తున్న కార్మికులు

తమ సమస్యల పరిష్కారం కోసం ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 48వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో సంఘం అధ్యక్షులు సుంకర నాగేశ్వరరావు మాట్లాడుతూ 48 రోజులుగా ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. తమ సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు బాసిన భద్రరావు, కె.వెంకటరమణ, ఆకుల రామకృష్ణ, వాకాడ భాస్కర్, సుంకర సత్తిరాజు, డి.రాజు, పి. శ్రీను, ఎం.భద్రరావు, బి.భద్రరావు, జి.సతీష్, జి.నాగేశ్వరరావు, మాపాతిన పాపారావు, అయ్యప్ప స్వామి, టి.సాయి, ఎస్‌కె.బషీర్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి - జగ్గంపేట



కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ శ్రీనివాస్

సర్కిల్ పరిధిలోని స్కూల్స్, కాలేజీ గ్రౌండ్స్‌లోకి బయట వ్యక్తులు ప్రవేశించిన, అవాంఛనీయ ఘటనలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ హెచ్చరించారు. మండలంలోని కాట్రావులపల్లి స్కూల్ గ్రౌండ్‌లో కొందరు యువకులు అనుచితంగా తిరుగుతున్నారని గుర్తించి వారి తండ్రులను, బంధువులను సోమవారం సర్కిల్ కార్యాలయానికి పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. పిల్లల ప్రవర్తనపై నిఘా పెట్టుకోవాలని, వేళ కానీ వేళలో ఇంటి నుంచి బయటకు పంపించకూడదని వారికి సూచించారు. బయట వ్యక్తులు స్కూల్స్, కళాశాలల్లోకి ప్రవేశించి అసభ్యకరంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైసిపి ఆధ్వార్యాన యువత పోరు బాట

ప్రజాశక్తి - కాకినాడ



పోరుబాటలో మాట్లాడుతున్న దాడిశెట్టి రాజా

వైసిపి ఆధ్వర్యంలో సోమవారం యువత పోరుబాట కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించారు. వైసిపి కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకూ ఈ ర్యాలీ సాగింది. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా, మాజీ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపి వంగా గీత, నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, వైసిపి మహిళ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ రాగిరెడ్డి చంద్రకళదీప్తి, యూత్ వింగ్ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల సహకారంతోనే కాలువల అభివృద్ధి

ప్రజాశక్తి - కాజులూరు



మందును పిచికారి చేస్తున్న సిబ్బంది

రైతుల సహకారంతోనే కాలువల అభివృద్ధి సాధ్యపడుతుందని కోటిపల్లి సాగునీటి పంపిణీ అధ్యక్షులు దాట్ల విజయగోపాలరాజు అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాలకు సంబంధించి మురుగు కాలువలు, పంట కాలువల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క, తూటును తొలగించేందుకు స్ప్రేయర్ల ద్వారా మందులు పిచికారి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువలలో పేరుకుపోయిన గుర్రపు డెక్క, తూటు తొలగించే ప్రక్రియలో భాగంగా మందులు పిచికారి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం తొలగించడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు పంట కాలువల్లో చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

బంధన్ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభం


ప్రజాశక్తి - పెద్దాపురం



బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

స్థానిక సినిమా సెంటర్ రహదారిలో ఏర్పాటు చేసిన బంధన్ బ్యాంకు బ్రాంచ్ కార్యాలయాన్ని సోమవారం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ పెదిరెడ్ల వెంకట శ్రీరామ్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, లలిత ఇండస్ట్రీస్ అధినేత మట్టే శ్రీనివాస్, పట్టణ టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు రంది సత్యనారాయణ, తూతిక రాజు, కొరుపూరి రాజు, జనసేన పట్టణ అధ్యక్షులు పోలమరశెట్టి సత్తిబాబు, ఒబిలిశెట్టి గణేష్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా ఒలింపిక్ డే రన్

ప్రజాశక్తి - సామర్లకోట, జగ్గంపేట



సామర్లకోటలో సర్టిఫికెట్లు అందిస్తున్న నిర్వాహకులు

జిల్లా ఒలింపిక్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ఒలింపిక్ డే రన్‌ను ఘనంగా నిర్వహించారు. స్థానిక మెహర్ కాంప్లెక్స్ సెంటర్ నుంచి పొట్టి శ్రీరాములు పార్కు వరకు పరుగు కొనసాగింది. ఒలింపిక్ రన్‌ను రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ జెండా ఊపి ప్రారంభించారు. ముగింపులో పాల్గొన్న వారికి సర్టిఫికెట్‌లు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ రన్ కమిటీ సభ్యులు తాళ్లూరి వైకుంఠం, కొండపల్లి శ్రీనివాస్, నిమ్మకాయల కిరణ్‌కుమార్, టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, కంటే జగదీష్‌మోహన్, కౌన్సిలర్ బలుసు వాసు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామకృష్ణ, బ్రహ్మన్న, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే జగ్గంపేట హైస్కూల్ నుంచి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు ఒలింపిక్ డే ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం టివిఎస్.రంగారావు, పిటి నాగమణి, కరాటే శిక్షకులు టివివి.రమణ, టి.లక్ష్మణరావు, కె.సాయికష్ణ, వై.దేవికృష్ణ, ఎం.వెంకటేష్, జయంత్, అభిషేక్, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జగ్గంపేట ర్యాలీలో మాట్లాడుతున్న సిఐ ప్రసాద్



నేలపై కూర్చున్న విద్యార్థులు

సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు చావాకుల నరసింహమూర్తి, కీర్తి మణికంఠ డిమాండ్ చేశారు. సోమవారం పాఠశాలను సందర్శించిన వారు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో 650 మంది విద్యార్థులు ఉంటే 65 బెంచీలు మాత్రమే ఉన్నాయని, విద్యార్థులు నేలపైనే కూర్చోవాల్సి వస్తుందన్నారు. విద్యార్థుల ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

హైస్కూల్లో రేకుల షెడ్డు ఏర్పాటు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మండలంలోని కొండేవరం జడ్‌పి ప్రాథమిక పాఠశాలలో సైకిల్ పార్కింగ్ కోసం రేకుల షెడ్‌ను నిర్మించారు. జనసేన నాయకులు గాది కొండబాబు, గోపి, బర్రె బుజ్జి, ఎస్ఎంసి ఛైర్మన్ వేమగిరి రాంబాబు, ఉపాధ్యాయులు సహకారంతో ఈ షెడ్‌ను నిర్మించినట్లు స్థానికులు సూరిబాబు, వెలుగుల అప్పలరాజు తెలిపారు. షెడ్ నిర్మాణ పనులు పూర్తి కావడంతో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

అన్న క్యాంటీన్‌లో అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట



అన్నదానం చేస్తున్న టిడిపి నాయకులు

స్థానిక ఎన్‌టిఆర్ స్మారక మందిరం వద్ద టిడిపి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అన్నా క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. ఈ అన్న క్యాంటీన్‌కు మర్రిపాక గ్రామానికి చెందిన బండారు చిన్నయ్య ఆర్థిక సాయం అందజేశారు. టిడిపి మండల అధ్యక్షులు మారిశెట్టి భద్రం పాల్గొని పేదలకు ఆహారం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, బద్ది సురేష్, దేగల సత్తిబాబు, కాపవరపు ప్రకాశరావు, గద్దె మారుతి, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

నిత్య పెళ్లి కూతురుపై ఫిర్యాదు

ప్రజాశక్తి - అమలాపురం

పలు పెళ్లిళ్ళు చేసుకున్న నిత్య పెళ్లి కూతురిపై ఎస్‌పి కృష్ణారావుకు సోమవారం బాధితులు ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామచంద్రపురం గ్రామానికి చెందిన బేతి వీర దుర్గ నీలిమ, ఆమె తల్లి బేతి వీరలక్ష్మి వారి సోదరులు రామకృష్ణ, కల్యాణ్ ఆర్థిక స్థితిమంతులైన విడాకులు తీసుకున్న పురుషులను టార్గెట్‌గా చేసుకుని మోసం చేస్తున్నారని వారు తెలిపారు. మాయ మాటలు చెప్పి అందినకాడికి డబ్బు దోచుకుంటారని తెలిపారు. సోమవారం నరసాపురం, పాలకొల్లు, కొవ్వూరు పట్టణాలకు చెందిన ముగ్గురు బాధితులు ఎస్‌పి కృష్ణారావును కలిసి ఫిర్యాదు చేశారు. ఆమె కాజేసిన సొమ్ము తిరిగి ఇప్పించాలని బాధితులు వేడుకున్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పట్టణంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో రూ.32,260 నగదును స్వాధీనం చేసుకుని, ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

పోగొట్టుకున్న బంగారు గొలుసు అందజేత

ప్రజాశక్తి - సామర్లకోట

పోగోట్టుకున్న బంగారు గొలుసును సిసి కెమెరా ఆధారంగా తెలుసుకుని బాధితురాలికి ఆ గొలుసును పోలీసులు అందజేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలావున్నాయి.. విశాఖపట్నంలోని జగదాంబ సెంటర్ ప్రాంతానికి చెందిన కలిపిరెడ్డి నారాయణమ్మ కాకినాడలో బంధువుల ఇంటిలో శుభకార్యం నిమిత్తం ఆదివారం రైలులో సామర్లకోట వచ్చారు. బయకు వచ్చే క్రమంలో బంగారు గొలుసుతో ఉన్న పరసును పోగొట్టుకున్నారు. కాకినాడకు బస్సు వెళ్లేందుకు సిద్ధపడుతున్న తరుణంలో ఆమె పరసు లేకపోవడంతో గుర్తించి స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ గరగారావుకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన స్టేషన్ సెంటర్లోని సిసి టివి పుటేజీలను పరిశీలించి పర్స్ కాజేసింది ఒక సాదువుగా గుర్తించారు. సాధువు కోసం రాత్రి 8 గంటల వరకు కాపు కాసి పోలీసులు అతనిని పట్టుకుని బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. డిఎస్‌పి డి.శ్రీహరిరాజు చేతులమీదుగా సోమవారం బాధితురాలికి బంగారు గొలుసును అందజేశారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణభగవాన్, ట్రాఫిక్ ఎస్ఐ గరగారావులను డిఎస్‌పి అభినందించారు.

దోపిడి దొంగలకు జైలు శిక్ష

ప్రజాశక్తి - ఏలేశ్వరం

దారి దోపిడీలకు పాల్పడిన ఇద్దరు నేరస్తులకు రెండేళ్ల .జైలు శిక్షతోపాటు, రూ.10 వేలు జరిమానాను న్యాయస్థానం విధించిందని ఎస్ఐ ఎన్.రామలింగేశ్వరరావు తెలిపారు. ఎర్రవరం జాతీయ రహదారిపై 2022 సెప్టెంబర్ 15వ తేదీ రాత్రి ఆటోను అడ్డగించి యజమాని మిశ్రా గణేష్ నుంచి నగదును దోచుకుపోయిన కేసులో ప్రత్తిపాడు న్యాయమూర్తి లంక గోపీనాథ్ ఈ తీర్పు చెప్పారన్నారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న రాజమహేంద్రవరంకు చెందిన రేగుల వినోద్, గుజ్జల రామకృష్ణలను నేరస్తులుగా పరిగణించి శిక్షలు విధించినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున ఎపిపి పున్నం రవీంద్ర వాదించగా, అప్పటి ఎస్ఐ సిహెచ్.విద్యాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారని తెలిపారు.

పరిజ్ఞానంపై పట్టు సాధించాలి

ప్రజాశక్తి - కాకినాడ

సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు పట్టు సాధించాలని జెఎన్‌టియుకె ప్రొఫెసర్ డాక్టర్ ఎఎస్ఎన్.చక్రవర్తి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పిజి కళాశాలలో గణితం, గణన ఆవిష్కరణలపై రెండు రోజుల అంతర్జాతీయ సమావేశం ప్రారంభం అయింది. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థులు ప్రయోగాత్మకంగా నేర్చుకున్నప్పుడు మరిన్ని అంశాలను తెలుసుకుంటారని అన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు పట్టు సాధించాలని తెలిపారు. కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ విభాగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని, విద్యార్థులకు అవసరమైన సాంకేతికతను అందిస్తున్నామని అన్నారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ పరిశోధనా వికాసానికి, భావ వినిమయానికి, నూతన ప్రాజెక్టులు రూపొందించడానికి నిర్వహించడానికి ఇటువంటి సదస్సులు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ కెవిఎస్.రామ చంద్రమూర్తి మాట్లాడారు. ఈ సదస్సును నిర్వహించిన వారిని ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి విఎస్ఎన్.కుమార్, వైస్ ప్రిన్సిపల్ సి.సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జ్ మూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటిలో బచ్చు ఫౌండేషన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - సామర్లకోట

ట్రిపుల్ ఐటి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు అర్హత సాధించినట్లు పాఠశాల హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ తెలిపారు. పాఠశాలకు చెందిన బి.తనుశ్రీ నూజివీడు, వై.అనూష, ఎస్.భార్గవ్ శ్రీకాకుళం క్యాంపస్‌లకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. విద్యార్థులను ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య, ఎస్ఎంసి ఛైర్మన్ అక్కిన చక్రధర్, వార్డు కౌన్సిలర్ బలుసు వాసు అభినందించారు.

పలువురికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక వెంకటేశ్వర స్వామి గుడిసెంటర్‌లోని సాయి సేవా మందిరంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి క్యాంపు మేనేజర్ డాక్టర్ చంటిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో శస్త్రచికిత్సకు 35 మందిని ఎంపిక చేశారు. అలాగే కళ్ళజోళ్ళుకు 30 మందిని ఎంపిక చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య బృందం బివి.కరీం, సాయి, మణికంఠ, సాయి సేవాసమితి జిల్లా కన్వీనర్ పాలచర్ల శ్రీనివాస్, చల్లా సాయిరాం, డి.వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు కుట్రలు

ప్రజాశక్తి - తుని



సమావేశంలో మాట్లాడుతున్న యనమల

కూటమి ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు మాజీ సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు ధ్వజమెత్తారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో తుని నియోజకవర్గ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధన వైపు అడుగులేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి అరాచక శక్తులను వెనకాల వేసుకుని జగన్ తిరుగుతున్నారని విమర్శించారు. ఒక్క అవకాశం ఇవ్వండని ప్రజలను ప్రాధేయపడి గెలిచి ఐదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల్లో నింపేసి తన రాక్షస తత్వాన్ని చూపించారని అన్నారు. స్థానిక ఎన్నికల దగ్గర పడడంతో ప్రతి నాయకుడు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. కష్టపడి పని చేసిన వారికి పార్టీలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అంకమ్మరెడ్డి రమేష్, నాయకులు యనమల రాజేష్, ఇన్నిగంట సత్యనారాయణ, మేక ఆనందసాగర్, పెద్దిరెడ్డి చిట్టిబాబు, లోగడ కృష్ణ, గాడి రాజబాబు పాల్గొన్నారు.

మరిడమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - పెద్దాపురం



ఈ నెల 24 రాత్రి జాగరణ ఉత్సవంతో ప్రారంభమై జూలై 31 వ తేదీ వరకు జరిగే మరిడమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ జాతరకు సుదూర ప్రాంతాల నుంచి ఆది, మంగళ, గురు, శుక్రవారాల్లో అధిక సంఖ్యలో యాత్రికులు వస్తుంటారన్నారు. వచ్చిన యాత్రికులు అందరూ అమ్మవారిని దర్శించుకునే విధంగా క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. యాత్రికులకు అవసరమైన మరుగుదొడ్లు దాతల సహాయ సహకారాలతో నిర్మించామన్నారు. వృద్ధులు, వికలాంగులు వెంటనే దర్శించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఆలయం వద్ద ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తామని చెప్పారు. వర్షాలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించామన్నారు. 30 మంది అదనపు సిబ్బందితో పాటు, దేవాదాయ శాఖకు చెందిన వివిధ ఆలయాల నుంచి 12 మంది సిబ్బందిని సహాయకులుగా నియమించినట్లు తెలిపారు. మంగలవారం రాత్రి జరిగే జాగరణ ఉత్సవాన్ని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభిస్తారన్నారు. జానపద కళారూపాలు, సాము గారడీలు, పెద్దపులాటలు, కాళికా, గరగలు, డప్పుల నృత్యాలతో ఈ ఉత్సవం తెల్లవారే వరకు కొనసాగుతుందన్నారు.

వైసిపి కౌన్సిలర్లపై ఎంఎల్ఎ ఆరోపణలు సరి కాదు

ప్రజాశక్తి - సామర్లకోట



సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌మోజెస్

మున్సిపాలిటీలో అభివృద్ధిని వైసిపి కౌన్సిలర్లు అడ్డుకుంటున్నారని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆరోపణలుచేయడం సరికాదని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఊబా జాన్‌మోజెస్, కౌన్సిలర్ ఆవాల లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. 2019 నుంచి పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రతీ వార్డులో రూ.25 లక్షలకు పైబడి పనులు చేయడం జరిగిందన్నారు. ఎఫ్‌సిఐ రోడ్డు, అమ్మాణమ్మ కాలనీ రోడ్డులను రూ.కోటికిపైగా నిధులతో నిర్మించడం జరిగిందన్నారు. మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి చేసిన అభివృద్ధి పనులను ఎంఎల్ఎ నిధులుగా చెప్పడం సరికాదన్నారు. కూటమి పాలనలో పట్టణంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని, వీటికి వైసిపి కౌన్సిలర్లు ఆమోదంతోనే జరిగాయనేది గుర్తుంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైసిపి కౌన్సిలర్లు పాగా సురేష్‌కుమార్, యార్లగడ్డ జగదీష్, జట్లా మోహన్, పిట్టా సత్యనారాయణ, వారా పాప, పెండ్యాల వెంకటలక్ష్మి, కానేటి రాజేశ్వరి, కో ఆప్షన్ సభ్యులు మన్యం చంద్రరావు పాల్గొన్నారు.

జియో టవర్ ఏర్పాటుపై ధర్నా

ప్రజాశక్తి - పెద్దాపురం



ధర్నా చేస్తున్న స్థానిక ప్రజలు

మండలంలోని గుడివాడ గ్రామంలో నివాస గృహాల మధ్య జియో టవర్ వద్దంటూ గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. సోమవారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద జరిగిన ఈ ధర్నా అనంతరం ఆర్‌డిఒ శ్రీరమణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా జియో టవర్ నిర్మాణ పనులు చేపట్టారన్నారు. ఈ టవర్ నిర్మాణం వల్ల వెలువడే రేడియేషన్ ధార్మికత వల్ల ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడుతుందన్నారు. అనేకమంది రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. వెంటనే ఈ టవర్ నిర్మాణ పనులను ఆపాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సత్యనారాయణ, గురాజు, బండారు వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ, మాధవి, గాయత్రి, స్రవంతి, మంగాదేవి, నూకరత్నం, హర్షిని, పార్వతి, సత్యసాయి, వీరలక్ష్మి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

జెవివి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక లయన్స్ కల్యాణ మండపం ఆవరణలో సోమవారం జన విజ్ఞాన వేదిక 37 ఏళ్లపూర్తి చేసుకున్న సందర్భంగా గోడ పత్రికను జెవివి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ప్రజల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని, దృక్పథాన్ని పెంపొందించేందుకు శక్తి మేరకు కృషి చేస్తుందన్నారు. విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడంతోపాటు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా నాయకులు వడిశెట్టి సత్యనారాయణ, ఎన్.సూర్యనారాయణ, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, వి.సూర్యనారాయణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపిపి పెంకే సత్యవతి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పాలకవర్గం సమావేశం ఎంపిపి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అధికారుల దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి రైతులకు అవసరమైన సేవలు అందించాలన్నారు. తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు నిర్ణయించిందని, ప్రతి గ్రామంలో ఇల్లు లేని పేదలను గుర్తించి వారితో దరఖాస్తు చేయించాలన్నారు. ఎంపిడిఒ డి.శ్రీలలిత మాట్లాడుతూ మండల పరిధిలో గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటుచేసిన లే అవుట్‌లలో ఇంకా ఇల్లు నిర్మించుకోని లబ్ధిదారులను గుర్తించి ఇల్లు నిర్మించుకునే విధంగా అవగాహన పెంచాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఎఒ కె.సంజయ్‌కుమార్, సిడిపిఒ జి.ఉష, డివైఇఒ ఈరంకి శర్మ మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, కార్యాలయం ఎఒ ఎం.సత్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ప్రోత్సాహ పథకం అమలు చేయాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

రిలయన్స్ కంపెనీ అమలు చేస్తున్న ప్రోత్సాహ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని గాడిమొగకు చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు కోరారు. సోమవారం గ్రామానికి చెందిన లంకె వీరబాబు, మల్లాడి వీరబాబు విలేకరులతో మాట్లాడారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ గాడిమొగలో నెలకొల్పిన ప్రారంభంలో గాడిమొగ పంచాయతీ ప్రజలకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ పరిశ్రమకు కుదిరిన ఒప్పందం మేరకు అమలు చేయాల్సిన పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. గాడి మొగ పంచాయతీ పరిధిలో 10వ తరగతి చదివిన విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలలో ఉచిత విద్య అందించాల్సివుందన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో చదువుతున్న మా ప్రాంత విద్యార్థుల నుంచి ఆ కళాశాల యాజమాన్యం రూ.30 వేలు వసూలు చేస్తుందని అన్నారు. సోమవారం గాడిమొగలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ గేటు వద్ద రెండు గంటల సేపు ఎదురుచూసిన లోపలికి వెళ్లడానికి అనుమతి ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా రిలయన్స్ కంపెనీ ఒప్పందం మేరకు అన్ని హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామాడి హేమ శేఖర్, లంకె ఈశ్వర్, సంగాడి చక్రవర్తి, కొప్పాడి ఏసు, శేఖర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని చెందుర్తి గ్రామంలో తోట వెంకటాచలం పుష్కర కాలువ పూడిక పనులను సోమవారం జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ సునీల్‌కుమార్, వైస్ ఛైర్మన్ పుటా నానిబాబు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌లో అర్జీల స్వీకరణ


ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక పాడా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాడా పీడీ ఎ.చైత్రవర్షిణి ప్రజలు నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ సమస్యలపై 58 అర్జీలు అందాయన్నారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎపిడి వసంతమాధవి, తహశీల్దార్ గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్

ప్రజాశక్తి - యానాం



మునిస్వామిని కలిసిన నూతన కమిషనర్

యానాం మున్సిపల్ కమిషనర్‌గా బుద్ధి అఖిల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునిస్వామిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్ఎఒ మునిస్వామి ఆయనకు అభినందనలు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.

పేరుకుపోయిన చెత్త

ప్రజాశక్తి - యానాం

స్థానిక రవీం ద్రనగర్‌లో చెత్త పేరుకు పోయి స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు పడు తున్నారు. గత కొన్ని రోజులుగా చెత్త తొలగించకపోవడంతో దుర్వాసన వస్తుందని, దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

టిడిపి కమిటీలకు పలువురి నియామకం

ప్రజాశక్తి - కోటనందూరు, తుని



పోతల సూరిబాబు



చింతమనేడి అబ్బాయి



కుసుమంచి శోభారాణి

కోటనందూరు మండల టిడిపి అధ్యక్షులుగా ఎస్‌ఆర్‌పేట గ్రామానికి చెందిన పోతల సూరిబాబు నియమితులయ్యారు. పోతల సూరిబాబు 1990 నుంచి టిడిపిలో సామాన్య కార్యకర్తగా ప్రజలకు సేవలు అందించారు. సర్పంచ్‌గా, తెలుగు యువత మండల అధ్యక్షులుగాను ప్రజలకు సేవలందించారు. పార్టీ మండల అధ్యక్షులుగా నియమించిన మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, ఎంఎల్ఎ యనమల దివ్య, నాయకులు యనమల రాజేష్, గాడి రాజబాబులకు సూరిబాబు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తుని పట్టణ, మండల టిడిపి అధ్యక్షులుగా కుసుమంచు శోభారాణి, చింతమనేడి అబ్బాయి నియమితులయ్యారు. కుసుమంచి శోభారాణి గతంలో తుని మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా పని చేశారు. చింతమనేని అబ్బాయి గత పదేళ్లగా టిడిపిలో సామాన్య కార్యకర్తగా పనిచేస్తున్నారు. పట్టణ, మండల అధ్యక్షులుగా నియమించిన టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, ఎంఎల్ఎ యనమల దివ్యకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - సామర్లకోట

మహిళా ప్రజా ప్రతినిధులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడం అవసరమని విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ కెఎన్‌వి.ప్రసాదరావు అన్నారు. సోమవారం విస్తరణ శిక్షణ కేంద్రంలో రాజమహేంద్రవరం డివిజన్‌కు చెందిన మహిళా సర్పంచులకు మూడు రోజుల శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారని, మహిళా సర్పంచులు తమ నిర్ణయాధికారాన్ని వినియోగించుకుని పాలనలో సుస్థిర మార్పు తీసుకురావాలని సూచించారు. తద్వారా స్వయంశక్తితో రాజకీయ, ఆర్థిక రంగాల్లో రాణించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆటపాటల ద్వారా సులభంగా బాధ్యతలు, అధికారాలను అవగతం చేసుకోవడంతో పాటు, నాయకత్వ పరంగా దృఢంగా నిలిచేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి.రమణ, కోర్సు కో-ఆర్డినేటర్ కె.సుశీల, సీనియర్ ఫ్యాకల్టీ ఎస్ఎస్.శర్మ పాల్గొన్నారు.

డయేరియాపై అవగాహన

ప్రజాశక్తి - గొల్లప్రోలు

డయేరియాపై ప్రజలు అవగాహన కలిగివుండాలని పిహెచ్‌సి వైద్యులు సునీత మెర్సి అన్నారు. సోమవారం మండలంలోని వన్నెపూడి, పట్టణంలోని కరణంగారితోట ప్రాంతాల్లో డయేరియాపై అవగాహన కల్పించారు. చేతి, ఆహార శుభ్రత, మరుగుదొడ్ల వాడకం, ఒఆర్ఎస్, ఉప్పు పంచదార ద్రావణం ప్రాణనష్టం జరగకుండా కాపాడతాయని వివరించారు. అలాగే దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా అవగాహన కల్పించారు. తమ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు లక్ష్మీనారాయణ, అహ్మద్ భాష, రజిమ్ బిమ్, నిర్మల, ఆనంద్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



బాధితులకు గిన్నెలు, బట్టలు అందజేస్తున్న విద్యార్థులు

హార్వెస్ట్ విద్యార్థుల సాయం

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని నవఖండ్రావాడ గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన ఎస్.భగవాన్‌దాస్ కుటుంబానికి స్థానిక హార్వెస్ట్ స్కూల్ విద్యార్థులు సాయం అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్లు సత్యానందరెడ్డి, సత్యమోహన్‌రెడ్డి మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యం సహకారంతో విద్యార్థులు బాధితులకు నిత్యవసర వస్తువులు, వంట సామాగ్రి, దుప్పట్లు సమకూర్చారని అన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోరంగి ఇడిసి ఎన్నిక వాయిదా

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని కోరంగి సిద్ధార్థ ఎకో డెవలప్‌మెంట్ కమిటి (ఇడిసి) ఎన్నిక వాయిదా పడింది. సోమవారం కోరంగి అంబేద్కర్ భవనం వద్ద ఇడిసి ఎన్నిక సమావేశం ఏర్పాటు చేశారు. అయితే ఇడిసి పరిధిలోని ప్రాంతాల మధ్య సభ్యుల కేటాయింపులో ఏకాభిప్రాయం రాకపోవడంతో ఎన్నిక జరుగలేదు. దీంతో ఎన్నిక నిర్వహించడానికి వచ్చిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వీరభద్రరావు, బీట్ ఆఫీసర్లు గోపి నాగేంద్రకుమార్, ధనుంజయ్ రావు ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

పాస్‌పోర్టు పడిపోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, వలసపాకల, గంగరాజు నగర్, డో.నెం.3-300రు కాపురస్తుడు రామవరపు దేవరాజు గారి కుమారుడు **రామవరపు నారాయణ రవిశంకర్** గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క పాస్‌పోర్ట్ నెం. **Y 1475121,** తేది 17-05-2024 కలది నేను ది.25-05-2025 తేదీన జిరాక్స్ నిమిత్తం మా ఇంటి నుండి సర్పవరం సెంటర్‌లో గల జిరాక్స్ షాపుకు నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టును తీసుకొని మోటార్ సైకిల్‌పై వెళ్ళుచుండగా నా యొక్క పాస్‌పోర్టు పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. కావున ఈ పాస్‌పోర్టు దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

రామవరపు నారాయణ రవిశంకర్
డో.నెం.3-300, గంగరాజు నగర్, వలసపాకల, కాకినాడ రూరల్, సెల్: 8367355777

ప్రకటన
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
FDIA 8/2023,O.S.897/2002

Between
Tammisri Bhadrayya,S/o.(Late) pettayya, R/o.Nabipeta, Nallajarla Mandal ...**Petitioner**
Tammisri Narasayya (Died) and Others (R14). Ayinaarthi Savithri, W/o.Sundara Rao, Yadavole. ...**Respondent**

వాయిదా 11-07-2025

పై నెంబరు ఫైనల్ డిక్రి పిటీషనులోని మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినాము. వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదిన ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియ పరచుకొనగలరు లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

K.S.RAGHAVULU
Advocate
13-11-14/6, Kovvur.W.G.Dt
Cell.9441116118

ప్రకటన
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.321/2009

Between
Pulapa Sunitha, D/o.Sreenivas, R/o. Pochavaram Tallapudi Mandal, E.G.Dt ...వాది
Pulapa Sreenivas and Others ...ప్రతివాద్దు
D7. Vakkantula Suranna Ratnam, D/o.Narendra Kumar,H/o.Rulla Subba Rao, Kumaradevam, Kovvuru Mandal.
D8. Vakkantula Mery Ratnam, D/o.Narendra Kumar,H/o.Rulla Subba Rao, Kumaradevam, Kovvuru Mandal.
D9. Vakkantula Sharoon Ratnam, D/o.Narendra Kumar,H/o.Rulla Subba Rao, Kumaradevam, Kovvuru Mandal.

వాయిదా తేది. 07-07-2025

పై నెంబరు దావాలోని 7 టు 9 ప్రతివాద్దు అయిన మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారాను మరియు రిజిష్టర్డు పోస్టు ద్వారాను దావా సమనులు పంపినాము. వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదిన ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు ఆక్షేపణలు ఏమైన ఉన్నచో తెలియపరచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

K.S.RAGHAVULU
Advocate
13-11-14/6, Kovvur.W.G.Dt
Cell.9441116118

ఒరిజినల్ దస్తావేజు పోయినది

జామి శ్రీలక్ష్మి భవాని, తండ్రి: రామకృష్ణ, డో.నెం. 58-15-25, సంజీవనగర్, పనసచెట్టు సెంటర్, రాజమండ్రి, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నా యొక్క జామి శ్రీలక్ష్మి భవాని పేరున గల **ఒరిజినల్ దస్తావేజు నెం. 1294/2019, Dt. 21-2-2019** రాజమండ్రి సబ్ రిజిష్టర్ వారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు **ది. 10-6-2025వ తేదీన** నేను కవర్‌లో పెట్టుకొని రాజమండ్రి గాంధీపురం-2 సెంటర్ నందు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా పోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

జామి శ్రీలక్ష్మి భవాని
డో.నెం. 58-15-25, సంజీవనగర్ పనసచెట్టు సెంటర్, రాజమండ్రి తూ॥గో॥జిల్లా, సెల్: 7997878338

డాక్యుమెంటు పడిపోయినది

కట్టా శ్రీనివాసరావు, S/o. అప్పారావు (లేటు), లక్ష్మీ చెరువు, ఉప్పలగుప్తం గ్రామం, ఉప్పలగుప్తం మండలం నివాసి అయిన నేను ది. 11-06-2025 తేదీన భూపయ్య అగ్రహారం మా బంధువుల ఇంటి వద్ద నుండి అమలాపురం టౌన్ బ్యాంకుకు ఆటోలో ప్రయాణిస్తుండగా ఉప్పలగుప్తం మండలంలో నా పేరుపై ఉన్న జిరాయితి పల్లంకి సంబంధించిన **డాక్యుమెంట్ నెంబర్ 7448/2019 రి.స. నెం.** 332-ఎ/3 లో య. 0.10 సెంట్లుకు సంబంధించిన డాక్యుమెంటు పడిపోయినది. దొరికినవారు ఈ అడ్రస్‌కు అందజేయగలరు.

కట్టా శ్రీనివాసరావు, S/o. అప్పారావు (లేటు), డో.నెం.4-44, లక్ష్మీ చెరువు,ఉప్పలగుప్తం గ్రామం, ఉప్పలగుప్తం మండలం, సెల్ : 9908447520

ఒరిజినల్ దస్తావేజు పోయినది

నా క్లయింటు **సింహాద్రి సూర్యప్రకాష్,** S/o. సింహాద్రి చల్లారావు, డో.నెం. 23/ఎ, జగ్గయ్య చెరువు, పిఠాపురం, తూ॥గో॥జిల్లా వారు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం,

నా క్లయింటు యొక్క సింహాద్రి సూర్యప్రకాష్ పేరున గల **ఒరిజినల్ దస్తావేజు 28791/2024, Dt. 17-12-2024,** సామర్లకోట సబ్‌రిజిష్టర్ వారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు **ది. 10-3-2025వ తేదీన** నాక్లయింటు కవర్ పెట్టుకొని బ్యాంక్ పని నిమిత్తం రాజమండ్రి ఎ.వి.అప్పారావు రోడ్డు నందు తన బైక్ వెనుక హుక్కుకి తగిలించుకొని వస్తు ఉండగా సెంటర్ నందు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా ఎ.వి.అప్పారావు రోడ్డు నందు పడిపోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము.

బి.ప్రభాకరరావు, అడ్వకేట్
డో.నెం. 44-17-17/1, అన్నపూర్ణమ్మపేట రాజమండ్రి, సెల్: 9440916878

In the Court of the IIIrd Additional District and Session Judge at Kakinada
O.P. No. 273/2022

Between:
Sikoti Prabhakar Rao ...*Petitioner*
AND
Sikoti Priyanka and Others ...*Respondents*

To:
R-1: Sikoti Priyanka, W/o. Prabhakar Rao, D.No. 3-87/2, Nerellamma Colony, Indrapalem (V), Kakinada Rural (M).
R-2: Katari Vasu, Pvt. Employee, D.No. 3-87/2, Nerellamma Colony, Indrapalem (V), Kakinada Rural (M).

పై నెంబరు పిటిషన్‌లో 1వ మరియు 2వ రెస్పాండెంట్లు అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 26-06-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

టి.పృథ్వీరాజ్, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9618872222

In The Court Of The Principal Civil Judge (Junior Division) Tanuku
O.S.No. 298/2024

Between:
Plaintiff: Puli Durga Prasad
Defendants: Gadi Subrahmanyam and another

వాది తరపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. గాది సుబ్రహ్మణ్యం,
S/o. సత్యనారాయణ, పురుషుడు, 36 సం॥లు, వ్యాపారం, D.No: 4-97/1, భట్లపాలెం గ్రామం, ఇందుపల్లి పంచాయితీ, అమలాపురం మండలం, Dr. B.R. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం JCJC.
2. గాది శ్రీదేవి,
W/o. సుబ్రహ్మణ్యం, స్త్రీ, 33 సం॥లు, గృహిణి, D.No: 4-97/1, భట్లపాలెం గ్రామం, ఇందుపల్లి పంచాయితీ, అమలాపురం మండలం, Dr. B.R. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం JCJC.

పై నెంబరు దావా గ్రంధంలో ప్రతివాదులు అయిన మీకు, పై నెంబరు దావా గ్రంధములో సమన్లు మరియు IA 2/2024 నందు నోటీసులు ఎన్నిసార్లు పంపించిననూ, మీకు సదరు సమన్లు మరియు నోటీసులు అమలుకానందున శ్రీ కోర్టు వారి ఆదేశం ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా మీరు ఈ ప్రకటన తేది నుండి 30 రోజులలోగా మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుటహాజరై మీ తాలుకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసింది గాను అట్లు కాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

E.V.S. Prasad,
Advocate,
Tanuku

Tanuku
Dt: 23-06-2025